విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

మంగళవారం 07 అక్టోబరు 2025 8 పేజీలు

గ్రామీణ ప్రాంతాలకు శుద్ధ జలాలు

- సరఫరా చేసేలా అధికారులు ప్రణాళికలు చేయాలి
- కలెక్టర్ వి.వినోద్ కుమార్

విశాలాంధ్ర - బాపట్ల :
గ్రామీణ ప్రాంతాల ప్రజలకు శుద్ధ జలాలు సరఫరా చేసేలా ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టమైన ప్రణాళిక ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. జల సంరక్షణ ప్రణాళికపై స్థానిక విస్తరణ శిక్షణ కేంద్రంలో నాలుగు జిల్లాల ఆర్డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ సోమవారం ప్రారంభించారు. ప్రారంభ సూచికగా జ్యోతిని వెలిగించి, గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలకు ఆయన పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. గ్రామాల అభివృద్ధి పనులు ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమని కలెక్టర్ చెప్పారు.జల వనరుల సంరక్షణ, అభివృద్ధిలోనూ ప్రజల సహకారం ఉండాలన్నారు.గ్రామాల అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అధునాతన సాంకేతికత పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని ఇంజినీర్లకు ఆయన సూచించారు.గ్రామాలలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి సమగ్ర ప్రణాళిక రూపొందించాలన్నారు.జల వనరులకు ఆధారమైన ప్రాంతం, వాటిని ప్రజలకు వినియోగించేలా కృషి చేయాలన్నారు.గ్రామీణ నీటి సరఫరా వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు.ఇంజినీర్లకు పునఃశ్చరణ తరగతులు నిర్వహించడం శుభ పరిణామం అన్నారు.ఇలాంటి శిక్షణలు వ్యక్తిత్వాన్ని మారుస్తాయని,విధుల పట్ల బాధ్యతను మరింత పెంచుతాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేయడం అద్భుతమైన అవకాశంగా ఆయన అభివర్ణించారు.తర్ఫీదు ద్వారా నవీకరణ అంశాలపై దృష్టి సారించాలన్నారు. ఇంజినీర్లు మరింత ఉత్సాహంగా పనిచేయాలన్నారు.ఇలాంటి శిక్షణల ద్వారా ఉద్యోగులు తాము చేసే పనిలో నిష్ణాతులవుతారన్నారు.2015లో ఐఏఎస్ అధికారిగా ఎంపికైనప్పటికీ గత ఏడాది మస్సూరీలో ఒక నెల 28 రోజులు పాటు మూడోసారి శిక్షణను సమర్థంగా పూర్తి చేశామన్నారు. మీకు నిర్వహించే శిక్షణలు నూతన ఆలోచనలతో ఉత్సాహాన్ని నింపుతాయన్నారు.ఇదే శిక్షణా కేంద్రంలో ఐఏఎస్ అధికారిగా నేను శిక్షణ పొందానని వారిలో ఉత్సాహాన్ని నింపారు.ప్రభుత్వ విధులను ఇష్టంతో, సంతోషంగా నిర్వర్తించాలన్నారు. గ్రామాలలో సమర్థంగా తాగునీరు సరఫరా చేయడం ఎలా అనే ఆలోచనతోనే పనిచేయాలని ఆయన పలు సూచనలు చేశారు.జల జీవన్ మిషన్ పనులు పక్కాగా చేపట్టాలన్నారు. పరిశుధ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అన్ని గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని,స్వచ్ఛతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జలజీవన్ మిషన్,స్వచ్ఛభారత్ కార్యక్రమాలను గ్రామాలలో విరివిగా చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత పర్యవేక్షణ ఇంజినీర్ రాఘవులు,ఆర్.డబ్ల్యు.ఎస్ .ఎస్.ఈ అనంతరాజు, డిపిఓ ప్రభాకర్ రావు పాల్గొన్నారు.

సమస్యల వలయంగా
ఒంగోలు శివారు కాలనీలు

- చిన్నపాటి వర్షాలకి జలమయంగా మారుతున్న వైనం
- కనీస మౌలిక వసతులు కరువు
- ఇబ్బందిపడుతున్న కాలనీవాసులు
- పట్టించుకోని అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, మునిసిపల్ అధికారులు

విశాలాంధ్ర -ఒంగోలు : ఒంగోలు శివారు కాలనీలు సమస్యల వలయాలుగా మారాయి. కనీస వసతులు లేక ప్రజలు అల్లాడుతున్నారు. కాలనీలోకి పోవాలంటే కనీస రోడ్లు లేక, సైడ్ కాలవలు లేక, వీధి దీపాలు లేక, ఇరుకు దారులతో, మంచి నీటి వసతి లేక, సరైన పారిశుధ్యం లేక, దోమల నడుమ ప్రజలు అల్లాడుతున్నారు. చిన్నపాటి వర్షాలకి ఒంగోలులోని పలు కాలనీలు జలమయంగా

మిగతా 2 లో ...

కల్తీ మద్యం తయారీపై సమగ్ర విచారణ
- ఎంపీ వైవీ సుబ్బారెడ్డి డిమాండ్

7 లో..

మంత్రి లోకేష్ దృష్టికి ఉపాధ్యాయ సమస్యలు తీసుకెళ్తా

- విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలని సూచన
- పోటీ పరీక్షల కోసం ప్రత్యేక గ్రంథాలయం
- పదిలో 580 మార్కులు దాటిన పాఠశాలకు రూ.లక్ష బహుమతి
- యుటీఎఫ్ సభలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

విశాలాంధ్ర-మార్కాపురం : ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళతానని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చెప్పారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడకలు స్థానిక జడ్పి బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు వి.శ్రీ రాములు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో పాటు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే కందుల నారాయరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధనేతర సమస్యలతో ఇబ్బంది పడుతున్నారనే విషయం తెలుసుకున్నారు. ఈ విషయం మంత్రి లోకేష్‌కు వివరిస్తానని చెప్పారు. ఉపాధ్యాయులకు

మిగతా 2 లో ...

శనగకు రూ.10 వేల గిట్టుబాటు కల్పించాలి

- ప్రభుత్వమే కొనుగోలు చేయాలి
- లేదా క్వింటాకు రూ.3 వేలు బోనస్ ప్రకటించాలి
- దేశీయ పంటల ఎగుమతులపై నిషేధాజ్ఞలు ఎత్తివేయాలి
- దిగుమతులపై గతంలో ఉన్న మాదిరి సుంకాలు విధించాలి
- దేశ , రైతాంగ ప్రయోజనాలకు ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి
- ధర్నాలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకుల డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు :
శనగ (బెంగాల్ గ్రామ్) పంటకు క్వింటాకు రూ.10వేలు గిట్టుబాటు ధర ప్రకటించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, లేదా క్వింటాకు రూ.3 వేలు బోనస్ ఇవ్వాలని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. ఒంగోలులోని కలెక్టరేట్ వద్ద శనగ పంటకు గిట్టుబాటు ధర కల్పించి, ప్రభుత్వం కొనుగోలు చేయాలి, లేనిపక్షంలో వేలు బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే.వీరారెడ్డి అధ్యక్షత వహించారు. ధర్నాను సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా శనగ పంటకు గిట్టుబాటు ధరలు రాక పండిన పంట కోల్డ్ స్టోరేజీ లలోనే 91 వేల టన్నులు నిల్వ ఉందన్నారు. గతేడాది ఒకసారి రూ. 10 వేలు వరకు ధరలు కలిగినా, కొనుగోలు మాత్రం నామమాత్రంగానే జరిగాయన్నారు. క్వింటా పంట ఉత్పత్తి ఖర్చు రూ. 7వేలకు పైనే ఖర్చవుతున్నాయన్నారు. తెగుళ్ల, ప్రతికూల వాతావరణం వలన పంట దిగుబడి పూర్తిగా తగ్గిపోయాన్నారు. క్వింటా శనగలు రూ. 10వేలుకు అమ్ముకుంటేనే కౌలు రైతు బతికి బట్టకట్టే పరిస్థితి నెలకొంటుందన్నారు. ఢిల్లీ కేంద్రంలో దేశవ్యాపిత 540 రైతు సంఘాలు ఐక్యంగా ఉద్యమిస్తూ ఎప్పటికప్పుడు ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను గమనిస్తూ, వాటికి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తూ, రైతుల ప్రయోజనాలు కాపాడేందుకు అమోఘంగా ప్రయత్నిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో అభ్యుదయ రైతు సంఘాలు, వామపక్ష రైతు సంఘాలు ఎల్లవేళలా రైతుల వెంట ఉండి ఢిల్లీ రైతు సంఘాలు ఇస్తున్న పిలుపులను జయప్రదం చేస్తూ, రైతాంగ ప్రయోజనాలను

మిగతా 2 లో ...

ఉపాధ్యాయ సమస్యలు తీసుకెళ్తా

(మొదటిపేజీ తరువాయి)

కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని చెప్పారు. ప్రభుత్వం పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఇక్కడి విద్యార్థుల్లో పోటీ పరీక్షల్లో నెగ్గి ఐఎఎస్, ఐపిఎస్ల వరకు వెళ్లేలా పోటీ పరీక్షల నెగ్గేందుకు ప్రత్యేకంగా గ్రంథాలయం ఏర్పాటు చేస్తానని చెప్పారు. పదో తరగతిలో 580 మార్కులు దాటిని ప్రభుత్వ పాఠశాలలకు తన సొంత నిధులతో రూ. లక్ష బహుమతిగా ఇస్తానని చెప్పారు. మెగా డిఎస్సీతో సిఎం చంద్రబాబునాయుడు టీచర్ పోస్టులు భర్తీ చేశారన్నారు. మార్కాపురంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కోసం కృషి చేస్తాన ని చెప్పారు. మార్కాపురం డిఎస్పి డాక్టర్ యు నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులు నేరప్రవృత్తికి దూరంగా ఉంచేలా, సమాజంలో ఉన్నతంగా ఎదిగేలా ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని సూచించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ హై మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఎమ్మెల్యే కందులకు సూచించారు. ఉపాధ్యాయుల సమస్యలతో పాటు ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునేందుకు నిరంతరం పోరాడుతున్నది యుటిఎఫ్ మాత్రమేనని చెప్పారు. మెగా డిఎస్సి నిర్వహించినా పశ్చిమ ప్రకాశం చాలా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ఖాళీల స్థానంలో విద్యా వాలంటీర్లను నియమించాలని కోరారు. జన సేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఎన్డిఎ కూటమి కట్టుబడి ఉందన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఒద్దుల వీరారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగులకు ఉన్న పెండింగ్ డిఎలు మం జూరు చేయాలన్నారు. పిఆర్సి కమిషన్ వేయాలని, 30శాతం మధ్యం తర భృతి ప్రకటించాలన్నారు. అనంతరం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ముత్తోజు సుధాకర్, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు వెన్నా చిన్న వె కటేశ్వరరెడ్డి, వి.కొండయ్య, పి.శ్రీరాంశెట్టి, ఎం.పావని, జి.వి. కృష్ణారె డ్డి, ఎం.శ్రీనివాసులు, ఎ.శ్రీనివాసులు, ఎస్ఎండి రఫీ, బాలగురవయ్యా తో పాటు వివిధ మండలాలకు చెందిన మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి పి.వి.క్రిష్ణారావు, ప్రముఖ సెఫాలజిస్ట్ యుటివి సిఇఓ శివ రాచర్ల, పెద్దారవీడు ఎంఇఒ-1 పి.శ్రీనివాసులు, పెద్దదోర్నాల ఎంఇఒ-1 బి. మస్తాన్నాయక్, స్థా నిక జడ్పి బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.చంద్రశే ఖరరెడ్డి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి. వెంకటేశ్వర్లు, జెవివి జిల్లా అధ్య క్షుడు యు.వెంకటరావు, యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఉమామహేశ్వరి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రాజ సులోచన, సీనియర్ నాయకులు పి.ప్రభాకర్, మార్కాపురం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.జయరామిరెడ్డి, వి.హజేష్, పెద్దారవీడు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.చెన్నారెడ్డి, ఆర్విబి శ్రీనివాస్, తర్లుపాడు మండల అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు ఎన్.చంద్రశేఖరయ్య, డి.వెంకటరెడ్డి, పెద్దదోర్నాల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.నాగేశ్వరరావు, శ్రీకాంత్, నాయకులు ఆర్పి నాసరయ్య, వై.పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు శివారు కాలనీలు

(మొదటిపేజీ తరువాయి)

మారుతున్నాయి. వర్షపు నీరు రోడ్లపై నిలవడమే కాకుండా, ఇళ్లల్లో చేరుతున్నాయి. వారాల తరబడి నీరు నిల్వ ఉండటంతో ప్రజలు అంటువ్యాధుల బారిన పడుతున్నారు. ఒంగోలులోని బత్తుల వారి కుంటలు గత రాత్రి కురిసిన వర్షం ఇప్పటికీ ఇండ్లలో చేరి నిలబడి ఉంది. ప్రజలు కనీసం వంట వండుకొని తినేందుకు కూడా ఇబ్బందులు పడుతున్నారు. దాతల కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. అలాగే దత్తాత్రేయ కాలనీ ఏర్పడి 25 సంవత్సరాల అవుతున్న ఇప్పటికీ మౌలిక వసతులు కల్పించలేదు. కాలనీలోకి ప్రవేశించాలంటే ముఖ ద్వారం వద్ద చిల్ల చెట్లు అడ్డంగా నిలుస్తున్నాయి. బాలాజీ నగర్ లో సైడ్ కాలవలు లేక ఎక్కడ నీరు అక్కడే రోడ్లపై నిలిచిపోయింది.

అధికారుల వెంటనే స్పందించాలి

- సీపీఐ ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు

ఒంగోలు మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి ఒంగోలు నగరంలోని శివారు కాలనీల మౌలిక వసతులపై దృష్టి సాధించాలని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు దోమలు ప్రబలకుండా ఫాగింగ్ చేయాలన్నారు. కాలనీలోని నీటిని వెలుపలకు పంపేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

కోడి పందెం శిబిరంపై పోలీసుల దాడి

విశాలాంధ్ర - సింగరాయకొండ : సింగరాయకొండ మండలం తీర ప్రాంత పోతయ్య పట్టపాలెం గ్రామ పంచాయతీలో కోడిపందెం నిర్వహిస్తున్న సమాచారం మేరకు పోలీస్లు దాడి చేసి మూడు కోళ్ల తోపాటు వారి వద్దనుండి 1.27,800 లక్షల రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై బి మహేంద్ర ఆదివారం సాయంత్రం సింగరాయకొండ పోలీస్ స్టేషన్ వద్ద మీడియా ప్రతినిధులతో వెల్లడించారు. జిల్లా యస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ప్రత్యేకించి జూదం, కోడి పందాల పై దృష్టి పెట్టి వాటిని నియంత్రించేందుకు చర్యలు చేపట్టింది. కోడి పందేల నిర్వాహణ పై పందాల పై నిఘా పెట్టిన పోలీసులకు అందిన పక్కా సమాచారం తో ఎస్సై మహేంద్ర తమ స్టేషన్ సిబ్బందితో దాడి చేసి కోడి పందెం ఆడుకున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. కోడి పందెం కోసం సిద్ధించిన మూడు కోళ్లను స్వాధీనం చేసుకున్నారు. కోడి పందెం నిర్వహించే ప్రదేశం వద్ద నిర్వాహకులు, పందెం రాయుళ్లకి చెందిన 1.27,800 లక్షల రూపాయలు స్వాధీనం చేసుకుని కోళ్లను పోలీస్ స్టేషన్ కి తరలించారు. కోడి పందెం శిబిరం పై పోలీస్ లు జరిపిన దాడి తో పందెం రాయుళ్లు పోలీస్ల పై ప్రతిఘటనకి దిగినట్లు ఎస్సై వివరించారు. బయటి ప్రాంతం నుండి వచ్చి కోడి పందెం లో పాల్గొన్న అధికార పార్టీ క్రియాశీలక నాయకుడి పాత్ర ప్రత్యక్షంగా ఉండడం తో దాన్ని పోలీస్ చర్యలపై దాడిగా చూపించి తగిన చర్యలు తీసుకునే విధంగా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు పోయినట్లు ఎస్సై మహేంద్ర వివరించారు. ఏఎస్సై బెగ్,శేషా రెడ్డి, హెడ్ కానిస్టేబుల్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమంగా నిర్బంధించిన బాలికలకు బాల సదనంలో ఆశ్రయం

విశాలాంధ్ర - తాళ్లూరు : తాళ్లూరు మండలంలోని దారం వారి పాలెంకు చెందిన ప్యాస్టిక్ వ్యర్థాలు సేకరించి కుటుంబాలకు చెందిన నాగులూరి పౌలు, సుభాషిని దంపతలకు ఆరుగురు సంతానం అందులో కుమార్తెలు ఆదర్శ, మేఘనలను నెల్లూరు జిల్లా బాతుల పెంపకం దారుడు ప్రసాద్ వద్ద గత రెండు సంవత్సరాల క్రితం కూలీకి పంపారు. గడువు ముగిసినా సరే బాతుల పెంపకం దారు వారి పిల్లలను అప్పగించక పోక పోవటంతో డిబిఆర్సీ జిల్లా కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వర రావును ఆశ్రయించారు. ఆయన అధికారుల దృష్టికి, న్యాయమూర్తి దృష్టికి తీసుకువెళ్లి కాకినాడ ప్రాంతంలో అక్రమ నిర్బంధంలో ఉన్న చిన్నారులకు విడిపించి నెల్లూరుకు పంపారు. సోమవారం డిఆర్సీ జిల్లా కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వర రావు, ప్రకాశం జిల్లా బాలల సంరక్షణ అధికారి డి. దినేష్ కుమార్, ఐసీడీఎస్ పీడీ ఎస్ సువర్ణ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాజా బాబును కలిసి కలిసారు. విషయాన్ని వివరించి తల్లిండ్రుల సమక్షంలో చిన్నారులను ఒంగోలు బాల సదనంకు తరలించించారు.

రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని ముత్త రాసిపాలెం గ్రామంలో ముప్పాళ్ళ అడ్డరోడ్డు వద్ద పొన్నలూరు ఎస్సై తన సిబ్బందితోపాటు వాహనాల తనిఖీచేస్తుండగా 4వ తేదీ తెల్లవారుజామున కనిగిరి వైపు నుండి కందుకూరు వైపుగా ఏపీ39డబ్ల్యుడీ 1227 అను నెంబర్ గల మహేంద్ర మీ ట్రక్ వాహనంలో 40 బస్తాల పిడిఎస్ రైసును అక్రమంగా తరలిస్తుండగా ఎస్సై అనుక్ తన సిబ్బందితో కలిసి మధ్యవర్తుల సమక్షంలో మినీ ట్రక్కును స్వాధీనపరచుకొని పొన్నలూరు ఎన్ఫోర్స్మెంట్ అధికారులకు అప్పగించినట్లు ఎస్ఐ అనుక్ సోమవారం తెలిపారు.

నేడు విద్యుత్ కోతలు

విశాలాంధ్ర-చీమకుర్తి : 7తేదీ మంగళవారం 33 కెవి లైన్ ఉప్పలపాడు నుండి మరి చెట్ల పాలెం వరకు పిఎంఐ వర్క్ జరుగు తుందని కావున ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఆర్.యల్. పురం సబ్స్టేషన్ పరిధిలో ఇండస్ట్రియల్ కు మరియు ఆర్.యల్. పురం పరిశ్రమలకు, గృహ, విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ అంతరాయం కలుగునని కావున వినియోగదారులకు తెలియజేయడమైనది డిప్యూటీ ఎద్యుకేటివ్ ఇంజనీర్ చీమకుర్తి ఆర్ మోహన్ రావు తెలియజేశారు.

గిట్టుబాటు కల్పించాలి

(మొదటిపేజీ తరువాయి)

కాపాడుతున్నాయన్నారు. అయితే రాష్ట్రంలోని మాత్రం అధికార పార్టీ, ప్రధాన ప్రతిపక్ష పార్టీ వ్యాపారస్తులకు కొమ్ముకాస్తూ, కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ రైతులను మాత్రం మాయమాటలతో మభ్య పెడుతున్నారన్నారు. ఎక్కువ భాగం రైతాంగం అధికార, ప్రతిపక్ష పార్టీల ప్రచారానికి, ప్రభావానికి లోనై జడత్వంలో కొట్టు, మిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని అలుసుగా తీసుకొని వ్యాపారస్తుల ఏజెంట్లు కిరాయి పుచ్చుకొని రైతు సంఘాల ఉద్యమాలను, రైతాంగ కష్టాన్ని చులకన భావంతో మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. దీనిని ఉద్యమం వెలుపుల ఉన్న రైతాంగం ఖండించకపోవడం రైతు సమస్యల కోసం పోరాడుతున్న వారిని తీవ్ర ఆవేదనకు గురి చేస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా రైతులు రైతాంగ సమస్యల పరిష్కారం కోసం, రైతాంగ ప్రయోజనాల కోసం ఎవరు పనిచేస్తున్నారో గుర్తించి రైతాంగ ఉద్యమాలలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జుజ్జూరి జయంతి బాబు మాట్లాడుతూ దేశ ప్రజల అవసరాలకు సరిపడా పంటలు పండనప్పుడు ఇతర దేశాల నుండి సరుకులు దిగుమతి చేసుకోవడం, దేశంలో అధిక ఉత్పత్తి జరిగినప్పుడు ఇతర దేశాలకు సరుకు ఎగుమతి చేసి పండించిన రైతులను, వినియోగదారులను ఆదుకోవడం ప్రభుత్వాల బాధ్యత అన్నారు. కానీ రాష్ట్రంలోని డబుల్ ఇంజన్ సర్కార్ గొప్ప గొప్ప వాగ్దానాలకి పరిమితమై, అమలు చేయడం మరిస్తుందని విమర్శించారు. ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమా రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఎగుమతి,దిగుమతి విధానం కార్పొరేట్లకు అనుకూలంగా, ఊడిగం చేసే విధంగా ఉన్నాయన్నారు. రాష్ట్ర రైతులను ఆదుకోవాల్సిన విషయంలో రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఒక దశ, దిశ లేకుండా పాలన సాగించటం కడు సోచనీయమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ పంటకు గిట్టుబాటు ధరల కల్పించిన దాఖలాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ పంట పండిస్తే ప్రభుత్వం గిట్టుబాటు ధరలు కల్పించి కొనుగోలు చేస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆచార్య రంగా కిసాన్ సంస్థ ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య మాట్లాడుతూ ఈ ఏడాది బర్లీ రైతులు గాని, వర్జీనియా పొగాకు రైతులు గాని, శనగ (బెంగాల్ గ్రామ్) రైతులు గాని, మిర్చి రైతులు గాని ప్రధాన పంటలు పండించే రైతులు ఏదైనా గిట్టుబాటు ధరలు పొందగలిగారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలోని ప్రధాన పంటలు పండించే ఏ రైతన్న సంతోషంగా ఉన్నారా అని ధ్వజమెత్తారు. ఎన్నికైన శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు వ్యవసాయ రంగం దీనావస్థ గురించి చట్ట సభలలో మాట్లాడక పోవడం, ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవటం, పరిష్కారానికి కృషి చేయకపోవడం దుర్మార్గమన్నారు. ఏపీ రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పరిటాల కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతుల సమస్యలు పరిష్కరిస్తామంటూ మొసలి కన్నీరుస్తూ, ఎన్నికలలో హామీలు ఇస్తూ అధికారంలో అడుగు పెట్టిన వెంటనే కార్పొరేట్ శక్తుల అడుగులకు మడుగులొత్తుతూ వారి సేవలలో తరించిపోతున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి శనగ పంటకు రూ. 10వేలు గిట్టుబాటు ధర కల్పించి, ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, లేనిపక్షంలో క్వింటాకు రూ. 3 వేలు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శ్రీకాంత్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా కార్పొరేట్ అనుకూల ఎగుమతి దిగుమతి విధానాలను సవరించి, దేశీయ రైతాంగ ప్రయోజనాలను కాపాడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ ని కలిసి సమస్యను వివరించి వినతి పత్రం అందజేశారు. స్పందించిన కలెక్టర్ మార్క్ ఫెడ్, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ను, మార్కెటింగ్ ఏడి ని పిలిచి శనగ పంట ధరలపై అధికారుల వద్ద ఉన్న సమాచారం తెలిపాలని పేర్కొన్నారు. అపరిమితంగా నిల్వలు ఉన్నాయని మార్కెటింగ్ ఏడి సమాధానం ఇవ్వగా, నిల్వల కొనుగోలుపై మార్క్ఫెడ్ సమాధానం చెప్పాలని కోరారు. మద్దతు ధరలకు శనగలు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకుంటామని, వెంటనే కొనుగోలు ప్రారంభిస్తామని అధికారులు సంయుక్త కిసాన్ మోర్చా నాయకులకు హామీ ఇచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో మద్దిపాడు, నాగులుప్పలపాడు, ఒంగోలు, టంగుటూరు, కొండపి మండలాల నుండి వచ్చిన రైతాంగం, మహిళా రైతులు పాల్గొన్నారు.

ఉరి వేసుకొని మహిళ ఆత్మహత్య

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని గోకులం గ్రామానికి చెందిన వివాహిత మహిళ నల్లపు సుజాత (35) కుటుంబ కలహాల నేపథ్యంలో వివాహిత మహిళ ఇంటిలో ఎవరు లేని సమయంలో సోమవారం ఉదయం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబీకులు బంధు వర్గాలు తెలిపారు. గ్రామస్తుల సమాచారం మేరకు ఉరి వేసుకున్న మహిళ ఇంట్లో ఎవరు లేని సమయంలో తన భర్త పొలంలోనికి వెళ్లిన సమయంలో ఆత్మహత్యకు పాల్పడినట్లు చెపుతున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ కృపా పావని కేసు నమోదు చేసి దర్యాప్తు మొదలుపెట్టారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం దేవలంపేట గ్రామంలో అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం చుట్టూ పెట్రోల్ పోసి నిప్పు పెట్టిన ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ ఘటనను ఖండిస్తూ పుల్లల చెరువు మండల కేంద్రంలో సోమవారం వైసీపీ రాష్ట్ర ఎస్సీసెల్ జాయింట్ సెక్రటరీ లింగంగుంట్ల రాములు నేతృత్వంలో దళిత సంఘాలు, రాజకీయ పార్టీలు, పెద్ద సంఖ్యలో ప్రజలు అంబేద్కర్ సెంటర్ వద్ద గుమికూడి, నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. రాములు మాట్లాడుతూ అంబేద్కర్ మా గౌరవ చిహ్నం. విగ్రహ ధ్వంసం ఒక పిరికి పంద చర్య అని ఆయన అన్నారు. పుల్లల చెరువు మండల వైసీపీ నాయకులు బూచేపల్లి వెంకటేశ్వర్లు, ఆరేపుల యర్రగురవయ్య, లింగంగుంట్ల మరియదాసు, లింగంగుంట్ల నగేశ్, లింగంగుంట్ల పౌలు, ముటుకూరి వెంకటేశ్వర్లు, చిరదల నారాయణ, థియో, గుంటి సుందర్, వెంకటేశ్వర్లు, రామారావు, గొడుగు గురవయ్య, సుండు దానియేలు పాల్గొన్నారు.

గ్రామానికి ప్రమాదకరంగా మలుపులు

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలోని గంగదేవిపల్లి గ్రామానికి ఇరువైపులా ప్రమాదకర మలుపులు ఉండటంతో ఎదురు వచ్చే వాహనాలు కనిపించక పలు ప్రమాదాలు నిత్యం జరుగుతున్నాయి. గ్రామం నడి మధ్య నుండి దొనకొండ-దర్శి వెళ్ళే ప్రధాన రహదారి ఉండటంతో చిన్న పెద్ద వాహనాలు ప్రతి రోజూ వందల సంఖ్యలో వెళ్తుంటాయి. ఏ వైపున స్పీడు బ్రేకర్లు కానీ, ప్రమాద హెచ్చరిక బోర్డులు కానీ ప్రస్తుతం లేక పోవటం, క్రొత్తగా ఈ మార్గం గుండా ప్రయాణించే వారికి ఎదురు రోడ్డు కనిపించనంతగా గల మలుపులు ఉన్నట్లు తెలియక పోవటంతో వేగంగా ప్రయాణిస్తూ పలు ప్రమాదాలకు గురైన సంఘటనలు జరిగాయి. ఇదే రోడ్డుకు అనుకుని గ్రామం నడి మధ్యలోనే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉంది. విద్యార్థులు పాఠశాలకు వెళ్ళాలంటే రోజూ అనేక సార్లు రోడ్డు దాటాల్సిందే. అయినప్పటికీ పాఠశాల ఎదురుగా ఎలాంటి స్పీడు బ్రేకరు, హెచ్చరిక బోర్డు లేదంటూ తల్లిదండ్రులు ఒకింత భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు వలన ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఎన్నో ఏళ్ళ నుండి ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పటికైనా ఆర్ అండ్ బీ అధికారులు గ్రామానికి ఇరువైపులా రోడ్డు మీద స్పీడు బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలంటూ గ్రామస్తులు కోరుతున్నారు.

స్పీడు బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి:.. కర్నాటి ఆంజనేయరెడ్డి, వైసీపీ మాజీ సర్పంచ్

గతంలో స్పీడు బ్రేకర్లు ఉన్నప్పటికీ రోడ్డు మరమ్మతుల సమయంలో అవి తారు అడుగున పడి పోయాయి. గ్రామానికి ఇరువైపులా, పాఠశాల ఎదురుగా మరలా స్పీడు బ్రేకర్లు పునరుద్ధరించి విద్యార్థులు, గ్రామస్తులు, ప్రయాణికులు ప్రమాదాల బారిన పడకుండా ఆర్ అండ్ బీ అధికారులు చర్యలు చేపట్టాలి. హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేస్తే ప్రయాణికులకు మేలు జరుగుతుంది.

సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్‌పై ప్రజలకు అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-పామూరు రూరల్ : సోమవారం స్థానిక పంచాయతీ కార్యాలయం నుండి మమ్మీ డాడీ సెంటర్ కూడలి వద్ద సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పై ప్రజలకు అవగాహన ర్యాలీ ఎంపీడీవోఎల్ బ్రహ్మయ్య, జీవి అరవిందరెడ్డి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మమ్మీ డాడీ సెంటర్ వద్ద విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. అధికారులు నాయకులు కలిసి ప్రజలకు కరపత్రం అందజేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూవ్యవసాయం, అనుబంధ రంగాల రైతులకు యంత్రాలపై జీఎస్టీ 12 శాతం నుంచి ఐదు శాతం వరకు తగ్గించడం వల్ల కలిగిన ప్రయోజనాలు వివరించారు. రూ.ఆరు లక్షల విలువైన ట్రాక్టర్పై పన్ను తగ్గించడం వల్ల రూ. 42వేలు ఆదా అవుతుందని తెలిపారు. సచివాలయం మరియు పంచాయతీ సిబ్బంది, కూటమి నాయకులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డి పాల్గొన్నారు.

మ్యాథ్స్ గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తులు స్వీకరణ

విశాలాంధ్ర-పామూరు : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మ్యాథ్స్ గెస్ట్ లెక్చరర్ పోస్టుకు అర్హత కలిగిన అభ్యర్థులు నుండి దరఖాస్తులు ను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె.రాజశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏదైన గుర్తింపు పొందిన యూని వర్సిటీ నుండి 50 శాతం మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అభ్యర్థులు 09.10.2025 తేది లోగా తమ పూర్తి బయోడేటా, అవసరమైన అన్ని సర్టిఫికేట్ల కాపీలతో కళాశాల కార్యాలయంలో దరఖాస్తు చేసు కోవాలని ప్రిన్సిపాల్ కె. రాజశేఖర్ తెలిపారు.

7న ఫ్యాఫ్టో ఆధ్వర్యంలో ధర్నా

విశాలాంధ్ర -తాళ్లూరు: ఉపాధ్యాయ అపరిష్కృత సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 7న ఫ్యాఫ్టో ఆధ్వర్యంలో 7న విజయవాడ ధర్నా చౌక్‌లో చేస్తున్న ధర్నాను విజయవంతం చెయ్యాలని ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) తాళ్లూరు మండల గౌర అధ్యక్షుడు, అధ్యక్ష, కార్యదర్శులు సంగు రవి చంద్రా రెడ్డి, గందారి నాగరాజు, నారిపెద్ది శ్రీనివాస రావు, జిల్లా కౌన్సిలర్ పోలం రెడ్డి సుబ్బా రెడ్డిలు కోరారు. 12వ పీఆర్సీ కమిటి, ఐఆర్, నాలుగు పెండింగ్‌ల డీఏ, ఈ హెచ్ ఎస్ అమలు, ఉపాధ్యాయులను యాప్‌ల భారం నుండి తప్పించుటకు తగిన చర్యలు వంటి వి ఏవి తీసుకోలేదని చెప్పారు.

సుప్రీం కోర్టు ఛీఫ్ జస్టిస్‌పై దాడికి ఖండన

విశాలాంధ్ర -తాళ్లూరు: సుప్రీం కోర్టు ఛీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడిని జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు దార అంజయ్య తీవ్రంగా ఖడించాడు. తాళ్లూరు ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహం వద్ద సంఘం ఆధ్వర్యంలో నిరసనను వ్యక్తం చేసారు. భారత దేశ అత్యున్నత న్యాయ స్థానంలో జస్టిస్ గవాయ్‌పై దాడి జరగటం హేయమైన చర్య అని అన్నారు. లాయర్ కిషోర్‌ను బార్ కౌన్సిల్ నుండి వెంటనే శాశ్వతంగా డీబార్ చెయ్యాలని, ఆయన పట్టాను రద్దు చెయ్యాలని కోరారు. ఒక కేసు విషయంలో దేవుడికి అడగండి అని వ్యాఖ్యానించినట్లుగా ప్రచారం చేసి హిందూ ధర్మాన్ని వ్యతిరేకించినట్లు ప్రచారం నిర్వహించి లాయర్ రాకేష్ కిషోర్ తన బూటు కాలు విసరటం భారత దేశ చరిత్రలో ఒక చీకటి రోజని అన్నారు. తక్షణం ఆయనను అరెస్ట్ చేసి ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చెయ్యాలని కోరారు.

'పేస్' విద్యార్థికి బంగారు పతకం

విశాలాంధ్ర-ఒంగోలు : ఎన్‌సిసి,ఆర్‌డిసి క్యాంపు పోటీలలో పేస్ పాలిటెక్నిక్ విద్యార్థి సకుమార్ బంగారు పతకం సాధించారు. పేస్ పాలిటెక్నిక్ కళాశాలలో తృతీయ సంవత్సరం సి.ఎం.ఈ విభాగం చదువుతున్న ఎస్.సుకుమార్, 34(ఎ) ఎన్‌సిసి బెటాలియన్ నిర్వహించిన ఆర్‌డిసి పోటీల్లో ప్రతిభ చూపారు. సెప్టెంబర్ 24తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు గుంటూరు దగ్గర లాయోలా కాలేజీలో ఈ పోటీలను నిర్వహించారు. దాదాపు 350 మంది విద్యార్థి విద్యార్థులు పాల్గొన్న పోటీల్లో సుకుమార్ అద్భుతమైన ప్రతిభను కనపరిచి బంగారు పతకం కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా కళాశాలలో స్టూడెంట్ సుకుమార్‌కు అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సభలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ బంగారు పతకం సాధించిన విద్యార్థిని అభినందించి కొనియాడారు. ఇలాంటి పథకాలు మరెన్నో సాధించి రాష్ట్రస్థాయిలో కూడా పతకం సాధించి మంచి పేరు తీసుకుని రావాలని తెలియజేశారు. ఈ సభలో కళాశాల ప్రిన్సిపాల్ డా.జీ.వి.కె.మూర్తి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జి.కోటిరెడ్డి,డీన్ ఆఫ్ ఆకాడమిక్స్ డా.సి.వి. సుబ్బారావు, డీన్ ఆఫ్ స్టూడెంట్ ఎఫైర్ డా. ఆర్. వీరాంజనేయులు, కళాశాల ఏ. ఓ. ఎం. రమణబాబు,డీన్ ఆఫ్ ప్లేస్మెంట్స్ శ్రీమతి, కె రూపాకేశ్,కళాశాల సి.ఈ.బాబు, డి.వసంత్ పాల్గొని సభను విజయ వంతం చేసారు.

మా పొట్ట కొట్టొద్దు

అధికారులకు ట్రాక్టర్ యజమానుల విన్నపం

విశాలాంధ్ర - ఒంగోలు: మా జీవనాధారాన్ని నిలిపివేసి, మా పొట్టలు కొట్టొద్దని వారాహి ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు కలెక్టరేట్లో నిర్వహిస్తున్న కలెక్టర్ గ్రీవెన్స్‌లో వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక పథకంలో భాగంగా ఇసుక రీచ్‌ల నుండి ఇసుకను ఎవరైనా ట్రాక్టర్ల ద్వారా, ఎడ్లబండి ద్వారా తరలించే అవకాశం ఇచ్చిందన్నారు. ఇసుక ఎత్తుడు కూలి, దంపు చేయవలసిన దూరాన్ని బట్టి రేట్లు నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అయితే ఒంగోలు తాలూకా పోలీసులు ప్రతిరోజు తమ ట్రాక్టర్లను సీజ్ చేసి, కేసు కట్టి, మైనింగ్ శాఖ అధికారులకు కేసును బదలాయిస్తున్నారని ఆరోపించారు. ఎక్కడా మైనింగ్ అధికారులు ఇసుక ట్రాక్టర్లపై దాడులు చేసిన దాఖలాలు లేవన్నారు. పోలీసు వారు ఇచ్చిన కంప్లీట్ మేరకే తాము అపరాధ రుసుము విధిస్తున్నట్లు మైనింగ్ అధికారులు చెబుతున్నట్లు ట్రాక్టర్ యజమానులు పేర్కొంటున్నారు. ప్రతిసారి అపరాధ రుసుం రూ.10 వేలు కట్టాల్సి రావడం తలకు మించిన భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకపక్క ఉచిత ఇసుక అని పేర్కొంటుంటే, మరో పక్క పోలీసులు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేయటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఇసుకను ఇసుక దంపుల వద్ద కొనుగోలు చేయాలని, బయట ఎక్కడ ఇసుక రీచ్‌ల నుండి ఇసుక తరలిస్తే కేసులు పెడతామని పోలీసులు హుకుం జారీ చేయడం ఎంతవరకు న్యాయమని వాపోతున్నారు. గత 25 సంవత్సరాలుగా ట్రాక్టర్లే మా జీవనాధారం అని, మా పొట్ట కొట్ట వద్దని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక ట్రాక్టర్లపై కేసులు నమోదు చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com మంగళవారం 07 | అక్టోబరు | 2025

అంబేద్కర్‌ను అవమానిస్తే సహించం

- సొసైటీ కార్యదర్శి వివాదస్పద వ్యాఖ్యలు
- దళితులు కూర్చోకుండా చెట్లు నరికివేత
- పల్లె ప్రజలపై నిఘా కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు
- కలెక్టర్, ఎస్పీకి గ్రామస్తుల ఫిర్యాదు

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : అంబేద్కర్ ఏమైనా హీరోనా ఆయన బొమ్మ పెట్టడానికి ఇంక రెండో పని మాల మాదిగలకు లేదా అని సొసైటీ కార్యదర్శి కమ్ము మస్తాన్‌రావు దుర్భషలాడాడని మార్టూరు మండలం బొబ్బేపల్లి గ్రామానికి చెందిన దళితులు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్‌లకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా దళితవాడకు చెందిన గొల్లమూడి సాయిబాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని మా పల్లెలో రోడ్డు పక్కన ఏర్పాటు చేసుకునేందుకు గ్రామంలో ఉన్న నాయకులను అడుగగా ఏర్పాటు చేసుకోమని పనులు ప్రారంభించామన్నారు. అయితే సొసైటీ భవనానికి రోడ్డు అవతల ఉన్న ఆర్‌అండ్‌బి స్థలంలో విగ్రహం ఏర్పాటుకు ప్రొక్లెయిన్‌తో పనులు ప్రారంభించగా సొసైటి కార్యదర్శి కమ్ము మస్తాన్‌రావు మీ మాల మాదిగలు ఇంకా ఇంతేనా అంటూ పలు విధాలుగా దుర్భషలాడారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోని దళితులమంతా దశాబ్దాలుగా రోడ్డుపక్కన ఉన్న చెట్లు కింద కూర్చొంటుండగా చెట్లను సైతం నరికించివేశాడని వాపోయారు. అదేవిధంగా సీసీ కెమెరాలు పెట్టి మేము ఎటు వెళ్తుంది వస్తుంది అనే నిఘా ఉంచారని చెప్పారు. దీంతో గ్రామస్తులంతా కలిసి బాపట్ల జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతిపత్రాన్ని అందజేసి అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని అదేవిధంగా మాల మాదిగ అని కులంపేరుతో దూషించిన కార్యదర్శి కమ్ము మస్తాన్‌రావుపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ఈ విషయంపై వివరణ అడిగేందుకు మస్తాన్‌రావును ఫోన్‌లో సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.

చెన్నై రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులను సన్మానించిన కటికల

విశాలాంధ్ర- వెలిగండ్ల : తమిళనాడు రాష్ట్ర సేవాదల్ అధ్యక్షుడు హుస్సేన్సు పెరుంబాకంలోని ఆయన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కటికల వెంకటరత్నం సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఎంతో మందిని ఎన్నికల్లో పాల్గొనేందుకు వారు చేసిన కృషిని అభినందనీయమని 2029 జరగబోవు ఎన్నికల్లో ఈ ప్రాంతంలో ఉంటున్న ఆంధ్ర ప్రజలను ప్రోత్సహించి వైయస్సార్ పార్టీ గెలుపు కోసం సహకరించాలని కోరారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన కటికల వెంకటరత్నం ను తమిళనాడు రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షుడు సన్మానించారు ఈ కార్యక్రమంలో తమిళనాడు సేవాదల్ జాయింట్ సెక్రటరీ భాను, లోకేష్‌నరేందర్ రెడ్డి, గ్రీష్మంత్ రెడ్డి, కిషోర్ రెడ్డి, కనిగిరి నియోజకవర్గానికి చెందిన నాయకులు గోన ఇజ్రాయెల్, కొండయ్య, గాబ్రీల్, బెంజి, ప్రసాద్, జాఫన్య ఫీలోమాన్ పాల్గొన్నారు.

విపత్కర పరిస్థితుల్లో రక్తదానం

విశాలాంధ్ర-టంగుటూరు : ఒంగోలు కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్సకు చేరిన ఒక క్యాన్సర్ బాధిత రోగికి ఆపరేషన్‌కు రక్తం అవసరమైంది. ఆ పేషంట్ రక్త గ్రూపు అత్యంత అరుదైన ఏబీ-నెగటివ్ కావడం వల్ల వైద్యులు అదే గ్రూప్ రక్త దాత ఉంటేనే సర్జరీ చేయగలమని అన్నారు. కానీ ఏబీ నెగెటివ్ అత్యంత అరుదైన గ్రూపు కావడం వల్ల ఆ గ్రూప్ రక్త దాతలు దొరకక పోవడం వల్ల ఆ రోగి కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. "రక్త దాతల వాట్సాప్ సమూహంలో యీ పోస్టు చూసిన ప్రముఖ పారిశ్రామిక వేత్త, టంగుటూరు మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు వెంటనే స్పందించి స్వయంగా ఒంగోలు కిమ్స్ హాస్పిటల్‌కు వెళ్ళి రక్తదానం చేసి ఆ రోగి ప్రాణాలు కాపాడారు. రోగి బంధువులు బెల్లం జయంత్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. కందుకూరు రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ ఛైర్మన్ చన్నా వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ జయంత్ బాబు అంతకుముందు కూడా చాలా సార్లు రక్తదానం చేసి ఎంతోమందిని ప్రాణాలు కాపాడాడు.

గ్రామ రెవెన్యూ సహాయకులకు పే స్కేల్ అమలు చేయాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఎన్నో ఏళ్లుగా గ్రామ రెవెన్యూ సహాయకులుగా పనిచేస్తున్న వీఆర్‌ఏలకు తక్షణమే పే స్కేల్ అమలు చేయాలని వీఆర్‌ఏలు కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదికలో అర్జీ అందజేశారు. గ్రామ రెవెన్యూ సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈ నెల 13వ 14వ తేదీలలో ధర్నాలు దీక్ష కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. రెవిన్యూ వ్యవస్థలో సుమారు19,359 మంది పనిచేస్తున్నారని తెలిపారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ ఎల్ లక్ష్మీనారాయణకు అందజేశారు. అర్జీ అందజేసిన వారిలో వరగాని యేసు, పి.వెంకటరావు, ఎన్ సునీల్, పి జ్యోతి, ఉన్నారు.

ఎస్సై శ్రీకాంత్‌కు అభినందనలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కొనకనమిట్ల మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన బి.శ్రీకాంత్‌ను సోమవారం కొనకనమిట్ల పోలీస్ స్టేషన్లో మండల టిడిపి శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఎస్ఐకి, శాలువా కప్పి పూలమాల వేసి బొకే ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి జవ్వాజి భాషాపతి నాయుడు వెలుగొండ ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కుందూరు కాశిరెడ్డి టిడిపి నాయకులు భీమాంజనేయరెడ్డి, కోడె గురవయ్య, జయరామిరెడ్డి, నిశనం డేవిడ్ సిహెచ్ పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ పనిముట్లపై రాయితీ

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండల కేంద్రమైన పుల్లలచెరువులో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల వ్యవసాయ అధికారి వి.గోపికృష్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియదాసు ఆధ్వర్యంలో స్థానిక మండల వ్యవసాయ కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ పాయ్యాల ప్రసాద్ మాట్లాడుతూ సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ భాగంగా వ్యవసాయ పరికరాలు, ట్రాక్టర్లు, ట్రాక్టర్ పనిముట్లు, డ్రోన్లు, డ్రిప్ ఇరిగేషన్ మరియు పరికరాలు సంబంధించి జీఎస్టి తగ్గుదల గురించి వివరించారు. కొత్తగా బిందు సేద్యం చేయబోయే రైతులకు 400 నుండి 5000 వరకు ఒక హెక్టార్కు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. స్థానిక మండల నాయకులు మరియు ప్రజా ప్రతినిధులు, మండల టిడిపి కన్వీనర్ పయ్యావుల ప్రసాదు, ఎంపీటీసీ మేడికొండ రాధాకృష్ణ, ఆయకట్టు ప్రెసిడెంట్ కుమార్ పాల్గొన్నారు.

గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే 'ముత్తుముల'

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని నరసింహునిపల్లె గ్రామంలో బద్రి పాండురంగారెడ్డి శ్రీమతి వెంకటలక్ష్మమ్మల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేశారు. స్థానిక నాయకులు బద్రి లక్ష్మీ రంగారెడ్డి గిద్దలూరు మార్కెట్ యార్డ్ సొసైటీ డైరెక్టర్ గోడి ఓబుల్ రెడ్డి ఎడమ కళ్ళు మాజీ సర్పంచ్ గురు స్వామి రెడ్డి శ్రీనివాసరెడ్డి బద్రీనాథ్ రెడ్డి బద్రి స్వామి రంగారెడ్డి పటాన్ రసూల్ ఖాన్ సయ్యద్ మియా గ్రామస్థులతో ముచ్చటించారు.

హడలెత్తిస్తున్న వీధి కుక్కలు

- పట్టించుకోని అధికారులు
- గుంపులు గుంపులుగా స్వైర విహారం

విశాలాంధ్ర-సిఎస్ పురం : మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ పరిసరాల్లో ప్రాంతాల్లో కుక్కల గుంపులు గుంపులుగా తిరుగుతూ సైర్య విహారం చేస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయి. బస్టాండు సెంటర్లో ప్రతిరోజు పగలు రాత్రి తేడా లేకుండా కుక్కలు గుంపులు తిరుగుతుండడంతో ఎవరైనా కనిపిస్తే వారిని చూసి దాడికి ప్రయత్నిస్తున్నాయి. చిన్న పిల్లలు స్కూల్కు వెళ్లే విద్యార్థులు హడలిపోతున్నారు దీంతో ప్రజలు భయం దొలన చెందుతున్నారు. మండల కేంద్రమైన సిఎస్పురం బస్టాండ్ సెంటర్ కు రావాలంటే ప్రజలు భయంతో జంకుతున్నారు. ఇటీవల కాలంలో కుక్క కాటు బారిన పడినవారు చాలామంది ఉన్నారు ఇప్పటికే పలువురిని కరిచి గాయాల పాలయ్యారు. చీకటైతే సాలు వాహన దారుల వెంట పడడంతో వాహనాలు అదుపుతప్పి కింద పడి గాయాలైన సంఘటనలు చోటు చేసుకున్నాయి. చుట్టుపక్కల గ్రామాల నుండి వందలాది మంది ప్రతిరోజూ బస్టాండ్ సెంటర్ కు ప్రయాణాలు, నిత్యవసర సరుకులు వ్యాపార లావాదేవీలు, ఆసుపత్రి పనులు, ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ అవసరాల నిమిత్తం వస్తుంటారు అయితే ఇటీవల కాలంలో కుక్కల బెడద మరింత పెరగడంతో ప్రజల ప్రాణాలకే ముప్పు పొంచి ఉంది. ఇప్పటికే పలువురు కుక్కల దాడికి గురై గాయపడి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి మరియు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి చికిత్స పొందుతున్నట్లు తెలుస్తుంది. ఒకప్పుడు కుక్క కాటుకు చెప్పు దెబ్బ అన్నారు పెద్దలు. కుక్క కాటుకు సరైన మందు చెప్పు దెబ్బ అయితే ఎన్ని కుక్కలు కరిచిన పర్వాలేదు భరిస్తాం కానీ కుక్క కాటు వల్ల రాబిస్ వ్యాధికి గురైతే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉన్నదని ప్రజలు భయపడుతున్నారు. పిల్లలు పాఠశాలలకు వెళ్తూ, పెద్దలు వివిధ పనుల నిమిత్తం వెళ్తూ ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. ప్రాణాలు పోయాక చర్యలు తీసుకోవడం వల్ల ప్రయోజనం ఏమిటి?" అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు ఇప్పటికైనా పంచాయతీ పాలకులు అధికారులు స్పందించి జంతు నియంత్రణ బృందాన్ని వెంటనే రంగంలోకి దించి కుక్కలను పట్టించాలని ప్రజలు కోరుతున్నారు.

క్లాప్‌మిత్రులుతోనే జిల్లాకు అవార్డులు

కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్

విశాలాంధ్ర - బాపట్ల : పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో పగలు,రాత్రి తేడా లేకుండా క్లాప్ మిత్రులు పనిచేయడం ద్వారానే బాపట్ల జిల్లాకు విరివిగా అవార్డులు లభించాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు.స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల ప్రదానోత్సవం స్థానిక కమ్మ కళ్యాణ మండపంలో సోమవారం జరిగింది. వేడుకల ప్రారంభ సూచికగా జిల్లా కలెక్టర్ జ్యోతిని వెలిగించి,గాంధీజీ చిత్రపటానికి పుష్పమాలతో ఘనంగా నివాళులర్పించారు.అనంతరం స్వచ్ఛ ఆంధ్ర అవార్డులకు ఎంపికైన వారికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేశారు. ప్రజల ఆరోగ్యం, విద్యా, వైద్య రంగాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లా కలెక్టర్ చెప్పారు. రానున్న మూడు నెలలలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిస్తున్నట్లు ప్రకటించారు.సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగం నిషేధం కొనసాగుతుందన్నారు.వ్యర్థాలను పద్ధతి ప్రకారం తొలగించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.చెత్త సంపద కేంద్రాలు సమర్థంగా నిర్వహిస్తామన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ నేతృత్వంలో జనవరి 25వ తేదీన ప్రారంభమైన స్వచ్ఛంధ్ర కార్యక్రమాలు సమర్థంగా ముగించుకున్నామన్నారు.స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర 2047 లక్ష్యాలలో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించినట్లు వివరించారు.

బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలంలోని కావూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాష్ట్రస్థాయి స్వచ్ఛత అవార్డు సాధించడం అభినందనీయమన్నారు.జిల్లాలో వివిధ రంగాలకు 49 అవార్డులు లభించడం సంతోష దాయకం అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రణాళి కబద్ధంగా ఎఫ్ ఎస్ టి పి లు ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేశామన్నారు.146 గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతున్నామన్నారు.

- గాంధీజీ స్ఫూర్తితో పారిశుధ్య కార్యక్రమాలు జిల్లాలో సమర్థంగా నిర్వహించామని ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్ తెలిపారు. పారిశుధ్య కార్మికుల వల్లనే ప్రజలు ఆరోగ్యంగా ఉన్నారన్నారు.

- ఆదర్శమైన జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దడానికి యంత్రాంగం కంకణబద్ధులై ఉండడం శుభ పరిణామం అని బుడా చైర్మన్ చలగాల రాజశేఖర్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, డిపిఓ ప్రభాకర్ రావు,స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.వెంకటరమణ ,స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ చిన్న శ్రీనివాసరావు,మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి,రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నారాయణ భట్టు,వివిధశాఖల జిల్లా అధికారులు,అవార్డు గ్రహీతలు తదితరులు పాల్గొన్నారు.

చెరువును తలపిస్తున్న పంట పొలాలు

విశాలాంధ్ర - యద్దనపూడి : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో గత రాత్రి కురిసిన భారీ వర్షాలకు పంట పొలాలు,నీట మునిగి చెరువులను తలపిస్తున్నాయి.యద్దనపూడి,చిలుకూరివారిపాలెం,పోలూరు గ్రామాల వద్ద వాగు పొంగిపొర్లుతున్నాయి.గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.చిలుకూరువారిపాలెం,పోలూరు గ్రామాలలో వద్ద వాగు నీరు పొలాలలో ప్రవహిస్తుంది.యణమదల గ్రామంలో ఎస్సీ కాలనీ వద్ద రోడ్డు కోతకు గురైంది . ఈ వర్షం వల్ల పంటలకు ప్రాణం పోసినట్లయితే రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన విద్య

విశాలాంధ్ర - యద్దనపూడి : పిల్లలు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో బాల్యారంభ విద్యపై తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సీడీపీవో సుభద్ర అన్నారు.మండలంలోని పూనూరు గ్రామంలో అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ మహా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యా రంభ దశలో పిల్లలకు ఆట పాటల ద్వారా విద్యా బోధన నేర్పించాలని,పుట్టిన బిడ్డకు తల్లి పాలు తాగించడంతో ప్రయోజనాలను గురించి తల్లులకు వివరించారు.ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.కోటేశ్వరరావు జీఎస్టిపై రోజువారి ఉపయోగించే వినియోగ వస్తువులపై ఎలక్ట్రానిక్ పరికరాలపై తగ్గిన పన్ను గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ సుజాత,అంగన్వాడీ కార్యకర్తలు జి.నవమ్మ, బి.వసంతలక్ష్మి, జి.కోటేశ్వరమ్మ,మహిళా సంరక్షణ అధికారి తానియా,ఏరియా నందలి తల్లులు తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీతో అన్ని వర్గాలకు మేలు

విశాలాంధ్ర - రేపల్లె : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ వస్తు సామగ్రిపై జీఎస్టీ ఎత్తివేయడంతో మధ్యతరగతి కుటుంబాలు,పేద కుటుంబాలకు ఎంతో లాభదాయకమని రేపల్లె ఏబీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవిచంద్ర కుమార్ తెలిపారు.సోమవారం ఏ.బి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ క్యాంపైన్‌పై కామర్స్ విభాగం అధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షత వహించారు.జీఎస్టీ యొక్క ప్రాముఖ్యత, వ్యాపారులు వినియోగదారులకు కలిగే ప్రయోజనాలు, అలాగే సూపర్ సేవర్ క్యాంపైన్ ద్వారా సరైన బిల్లులు తీసుకోవడం వల్ల కలిగే లాభాలను ప్రిన్సిపాల్ వివరించారు.ఈ సందర్భంగా కామర్స్ అధ్యాపకులు డాక్టర్ పి.మురళి మాట్లాడుతూ ప్రతి పౌరుడు పన్ను చెల్లించే బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తే దేశ ఆర్థిక స్థితి బలపడుతుందని అన్నారు.బి.కాం కంప్యూటర్ అప్లికేషన్స్ విద్యార్థులు,అధ్యాపకులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పోలయ్యకు ఉత్తమ స్వచ్ఛత గ్రీన్ అంబాసిడర్ అవార్డు



విశాలాంధ్ర - జె.పంగులూరు : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు 2025వ సంవత్సరానికి ప్రకటించిన స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల్లో జె. పంగులూరు మండలం పరిధిలోని రామకూరు గ్రామ పంచాయితీకు చెందిన గ్రీన్ అంబాసిడర్ వేటగిరి పోలయ్య జిల్లా స్థాయిలో ఉత్తమ స్వచ్ఛత గ్రీన్ అంబాసిడర్ అవార్డుకు ఎంపిక అయ్యారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె. స్వరూపరాణి డిప్యూటీ ఎంపీడీవో కె.సుమంత్ రామకూరు పంచాయతీ కార్యదర్శి యం.శిరీష మండల పరిధిలోని కార్యదర్శులు వేటగిరి పోలయ్యకు అభినందనలు తెలియజేశారు.

నేడు సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - పర్చూరు : మండల సర్వసభ్య సమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 7వ తేదీ మంగళ వారం ఉదయం 10 గంటలకు జరుగుతుందని ఎంపీడీవో ప్రద్యుమ్న కుమార్ ప్రకటనలో తెలిపారు.సమావేశానికి ఎంపీపీ మేకా ఆనంద్ కుమారి అధ్యక్షత వహిస్తారని, ఎంపీటీసీలు, సర్పంచులు,అధికారులు హాజరు కావాలని కోరారు.

మినుములో తలమాడు తెగులుకు నివారణ చర్యలు

విశాలాంధ్ర - యద్దనపూడి : వర్షాభావ పరిస్థితుల వలన మినుము పంటలో తలమాడు తెగులు ఆశించినట్లు గుర్తించడం జరిగిందని వ్యవసాయ శాఖ అధికారి ఎస్.వి.పి కుమారి అన్నారు.మండలంలోని పలు గ్రామాల్లో మినుము పంటను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇది వైరల్ తెగులు అని,ఇది ఒక మొక్క నుంచి మరో మొక్కకు వ్యాప్తి చెందుతుందని,తెగులు ఆశించిన మొక్కల్లో అంచులు వెనుకకు తిరిగి ముడుచుకొని మెలికల తిరిగి ఉంటాయన్నారు.పంట లేత దశలో ఈ వ్యాధి వస్తే తలలు మాడిపోయి,గిడస భారీ మొక్కలు ఎండి పోతాయన్నారు. కావున మొక్కల ఎండిపోవటానికి కారణమైన తామర పురుగులను నివారించుకోవాలన్నారు. తామర పురుగుల నివారణకు పిఫ్రోనిల్ 1.5 మి.లీ (లేదా)పై మిథోయేట్ (రోగర్) 2 మి.లీ ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి,ఉద్నతి ఎక్కవగా ఉంటే స్పైనోసాద్ (ట్రేసర్) 0.3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకుంటే తామర పురుగుతో పాటు మరూకా మచ్చల పురుగు కూడా నివారించు కోవచ్చు అని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

అనిల్ కుమార్‌కు అభినందనలు

విశాలాంధ్ర - సంతమాగులూరు : ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన నామినేటెడ్ పోస్టు లో పర్చూరు నియోజకవర్గ జనసేన నాయకులు ఆల అనిల్ కుమార్ శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులుగా నియమితులయ్యారు.ఈ మేరకు సోమవారం పాతమాగులూరుకు చెందిన ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి చల్లా వెంకటకృష్ణారావు,అడవిపాలెం నేత దిండు ప్రసన్నకుమార్ సోమవారం అనిల్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా ఆయనను శాలువా,జ్ఞాపికతో చిరు సత్కారం చేసి అభినందనలు తెలియజేశారు.

స్వాతంత్ర పోరాట వీరుడు వడ్డే ఓబన్న

విశాలాంధ్ర - వేటపాలెం : వడ్డెర జాతి ముద్దుబిడ్డ,ప్రథమ స్వాతంత్ర్య పోరాటవీరుడు వడ్డెర యోధుడు వడ్డే ఓబన్న 179వ వర్ధంతి వేడుకలు వేటపాలెం రైల్వే స్టేషన్ రోడ్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం వడ్డెర యువ నాయకుడు కుంచాల సింగయ్య ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమానికి వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మల్లెం అంజమ్మ,వడ్డెర సంఘ పెద్ద తన్నీరు బసవయ్య ముఖ్య అతిథులుగా హాజరై వడ్డెర వీరుడు ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.అనంతరం వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మల్లం అంజమ్మ,వడ్డెర నాయకుడు తన్నీరు బసవయ్య,వడ్డెర నాయకురాలు దేవర్ల లక్ష్మిలను వారు చేసిన సేవలకు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మల్లెం అంజమ్మ మాట్లాడుతూ వడ్డెర వీరుడు ఓబన్న బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తొలి స్వాతంత్ర్య యోధుడని,ఆయన త్యాగం,ధైర్యం ఈ తరం యువతకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. అనంతరం తన్నీరు రత్తమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు తన్నీరు ప్రసాద్,బసవయ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో వేటపాలెం వడ్డెర సంఘం అధ్యక్షులు మల్లెల శ్రీను,మల్లెల రవి,పల్లపు శ్రీను,చల్ల గంగరాజు,కుంచాల మంగరాజు,కుంచాల వెంకటేశ్వర్లు,మల్లెల కృపారావు,దేవర్ల లక్ష్మి,గుంజి రాజేశ్వరి, వాణి తదితరులు పాల్గొన్నారు.

8 నుండి డివిజన్ స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - చీరాల : చీరాల డివిజన్ స్థాయి ఆటల పోటీలు ఈనెల 8, 9,10వ తేదీలలో ఘనంగా నిర్వహించబడనున్నాయని చీరాల డివిజన్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి కర్ణ నాగేశ్వరరావు తెలిపారు.స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరగనున్న ఈ పోటీలు పందిళ్ళపల్లి, ఇంకొల్లు,మార్టూరు మండల పరిధిలోని కొలలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో జరుగుతాయని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 8వ తేదీ అండర్-17 వాలీబాల్ పోటీలు బాలికలకు,అండర్-14,అండర్-17 ఖోఖో పోటీలు బాల,బాలికలకు కొలలపూడి హైస్కూల్‌లో నిర్వహించబడతాయని తెలిపారు.అక్టోబర్ 9వ తేదీ అండర్-14, అండర్-17 వాలీబాల్ పోటీలు బాలురకు, అలాగే అండర్-14, అండర్-17 షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు బాల,బాలికలకు పందిళ్ళపల్లి హైస్కూల్‌లో జరుగుతాయని చెప్పారు.అక్టోబర్ 10వ తేదీ అండర్-14, అండర్-17 కబడ్డీ పోటీలు బాల,బాలికలకు ఇంకొల్లు హైస్కూల్‌లో నిర్వహించబడనున్నాయని ఆయన పేర్కొన్నారు.ఈ పోటీల్లో విజేతలను జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేయనున్నామని,అందుకోసం ఆయా విభాగాల్లో జిల్లా స్థాయి ఎంపిక అదే తేదీల్లో నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

గ్రీవెన్స్ లో రెండు అర్జీలు

విశాలాంధ్ర-మద్దిపాడు : మద్దిపాడు తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ లో రెండు అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ వేమూరి ఆదిలక్ష్మి తెలిపారు. గుండ్లపల్లి దొడ్డవరం గ్రామాల నుండి భూమి సర్వే కొరకు అర్జీలు వచ్చినట్లు తెలిపారు. సమస్యను పరిష్కరిస్తామని అన్నారు.

పేద విద్యార్థులకు అండగా రాజకుమార్

విశాలాంధ్ర - చీరాల : చీరాల లతా హాస్పిటల్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో డాక్టర్ రాజకుమార్ ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువు కొనసాగించలేని విద్యార్థులకు మొత్తం రూ.15,000 సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన,ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి సహాయం చేయడం ప్రతి వైద్యుడి సామాజిక బాధ్యతని అన్నారు.లతా హాస్పిటల్ సేవా ట్రస్ట్ ద్వారా చీరాలలో ఆరోగ్య శిబిరాలు, విద్యార్థులకు ప్రోత్సాహకాలు,ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక సహాయం వంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.కార్యక్రమంలో లతా హాస్పిటల్ సిబ్బంది,సేవా ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : 11 కెవి తోటవారిపాలెం ఫీడర్ యొక్క పిఎంఐ,విద్యుత్ లైన్ల మరమ్మతులు జరుగుతున్న కారణంగా మంగళవారం మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని చీరాల రూరల్ సెక్షన్ ఏఈ ఎస్.రాజేంద్రకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.మండలంలోని తోటవారిపాలెం గ్రామం విద్యుత్ వినియోగదారులు,ప్రజలు విద్యుత్ శాఖకి సహకరించాలని కోరారు.

తమిళనాడులో ఏల్చూరు వాసి మృతి

విశాలాంధ్ర - సంతమాగులూరు : బతుకుతెరువు కోసం లారీ డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్న ఆ యువకుడిని రోడ్డు ప్రమాదం రూపంలో మృత్యువు కబలించింది. ఫలితంగా అతని భార్య,తన ఇద్దరు చిన్నారులకు తీరని శోకం మిగిల్చింది.అందిన సమాచారం ప్రకారం ఏల్చూరుకు చెందిన అమలగిరి వెంకటేష్ (24) లారీ డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించు కుంటున్నాడు.వారం క్రితం లారీలో సరకు నింపుకొని తమిళనాడు వైపు వెళ్లాడు.రెండు రోజుల క్రితం తమ వాహనాన్ని రోడ్డు పక్కన నిలుపుదల చేసి,కాలకృత్యాలు తీర్చుకుంటుండగా మరో వాహనం ఢీకొట్టినట్లు సమా చారం.ఈ ప్రమాదంలో వెంకటేష్ అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.రెండు నెలల క్రితం మృతుడి అమ్మ పద్మ పిడుగుపాటుకు గురై చనిపోయింది.ఇప్పుడు ఆమె పెద్దకుమారుడు వెంకటేష్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

నూతన చెక్ పోస్టులు ప్రారంభం

విశాలాంధ్ర - బాపట్ల : ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆదేశానుసారం బాపట్ల మండలంలోని వెదుళ్ళపల్లి హైవే సెంటర్లో,బాపట్ల మార్కెట్ యార్డు దగ్గర నూతన చెక్ పోస్టులను బాపట్ల మార్కెట్ యార్డు చైర్మన్ కావూరి శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఏపూరి భూపతిరావు,డైరెక్టర్లు,మార్కెట్ యార్డు సెక్రెటరీ,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

108 వాహనం బైకు ఢీ: ఇరువురు మృతి

విశాలాంధ్ర-పెద్దారవీడు : పెద్దారవీడు మండలం ఎస్.కొత్తపల్లి వద్ద బైక్ -108 వాహనం ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా మృతి చెందిన యువకులు దోర్నాల మండలం రామచంద్రకోటకి చెందిన బొమ్మనబోయిన కొండల రాజు (18), ధనంకుల లక్ష్మయ్య (23)గా స్థానికులు గుర్తించారు. మార్కాపురం వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అంబేద్కర్ విగ్రహ ఘటనపై విచారించాలి

- దెగరముడిలో కలెక్టర్,ఎస్పీ సందర్శించాలి
- గ్రామ కార్యదర్శి పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి
- దళిత నేత నీలం డిమాండ్

విశాలాంధ్ర - అద్దంకి : దెగరముడి గ్రామాన్ని బాపట్ల జిల్లా కలెక్టర్,ఎస్పీలు సందర్శించి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పునర్ ప్రతిష్టించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు.సోమవారం అద్దంకిలోని బంగ్లా రోడ్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మహానాడు దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా నాగేంద్రరావు మాట్లాడుతూ బాపట్ల జిల్లా మార్టూరు మండలం దేగర ముడి గ్రామంలో నెల క్రితం స్థానిక ఎస్సీ కాలనీవాసులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రభుత్వ స్థలం పంచాయతీ అనుమతితోని విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నారు.స్థానిక టీడీపీ నాయకుల ప్రోత్బలంతో ఆ గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావు రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించాడు. విగ్రహ ఏర్పాటులో చురుగ్గా ఉన్న ఇద్దరు దళిత యువకులను పోతులూరి ప్రమోద్ కుమారులను మార్టూరు సిఐ శేషగిరి పోలీస్ స్టేషన్‌కు పిలిచి స్థానిక టిడిపి నాయకుల పర్యవేక్షణలోనే వారికి కానిస్టేబుల్‌తోనే బూట్లు తోటి కాళ్ళ మీద తొక్కి పట్టి థర్డ్ డిగ్రీ ప్రయోగించారన్నారు. ఇవన్నీ విషయాలను కలెక్టర్,ఎస్పీకు ఫిర్యాదు చేయడం జరిగినదని కలెక్టర్ ఆదేశాలతో బాపట్ల ఆర్డిఓ డీఎస్ పి సోషల్ వెల్ఫేర్ డిడిలు గ్రామాన్ని సందర్శించకుండా స్థానిక మండల కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఇంత వరకు గ్రామ కార్యదర్శిపై మార్టూరు సిఐ శేషగిరిపై కానిస్టేబుల్‌పై చర్య తీసుకోపోగా డాక్టర్ అంబేద్కర్ గ్రహాన్ని ఏర్పాటు చేయలేదన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దారా అంజయ్య,నియోజకవర్గ అధ్యక్షుడు అంకం కిరణ్ కుమార్ మాట్లాడుతూ దళితుల మీద దాడులను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను తొలగించడం నిప్పు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు.వాటికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ ఈ కార్యక్రమంలో కాకుమను రవి కృష్ణ, సుబ్బారావు,బద్రి కోటేశ్వరరావు,నాగేశ్వరరావు, రామంజి, అనిల్,శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : విద్యార్థుల మానసిక ఆరోగ్యం కోసం జిల్లా సమగ్ర శిక్ష శాఖ ద్వారా చేపట్టవలసిన కార్యక్రమాల వివరాలు సోమవారం పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వివి నారాయణ తెలియజేశారు. ఈనెల 6 తేదీ నుండి 10వ తేదీ వరకు ఈ కార్యక్రమం ప్రతి పాఠశాలలోనూ నిర్వహించబడుతుందన్నారు.దీనిలో భాగంగా ధాన్యాలను ఆహారంగా ఎలా తీసుకోవాలని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.నిత్యజీవితంలో ఆరోగ్యకరమైన ఆహారాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించుట,ఆరోగ్యం కోసం వండకుండా ఆహారాన్ని ఎలా తీసుకోవాలని దానిపై విద్యార్థులకు వివరించారు.పాఠశాల సోషల్ ఉపాధ్యాయులు కే.జగన్ మోహన్‌రావు విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జీఎస్టీ తగ్గింపు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో బిట్రా జయలక్ష్మి,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకి గ్రంథాలయ భవన సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం గ్రంథాలయ ఆవశ్యకత అంశం మీద అద్దంకిలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.పోటీలకు 129 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈఓ కేవి శ్రీనివాసరావు చెప్పారు.ఈ పోటీలను బొమ్మనంపాడు జడ్పీ హైస్కూల్ హెచ్ఎం శ్రీనివాసమూర్తి,అద్దంకి గ్రంథాలయ భవన సాధన సమితి జాయింట్ సెక్రెటరీ షేక్ మహమ్మద్ రసూల్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు చెప్పారు.పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఈనెల 11న బహుమతులు ప్రధానం చేస్తామని ఎంఈఓ తెలిపారు.

రోడ్డుపై గుంతల పూడ్చివేయాలి

విశాలాంధ్ర - రేపల్లె : మండలంలోని గుడి కాయలంక-సజ్జావారిపాలెం వరకు కొత్తగా వేసిన తారు రోడ్డు కేవలం నాలుగు నెలలు పూర్తయింది.ఈ రోడ్డుపై పెద్ద పెద్ద గుంటలు పడి ప్రయాణికులకు ఇబ్బందిగా మారిందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాక్షాత్తు మంత్రి నియోజకవర్గంలోనే ఇలాంటి రోడ్లు నిర్మిస్తే ప్రజా విశ్వాసం కోల్పోతారని నియోజకవర్గ ప్రజలు వెల్లడిస్తున్నారు.సత్వరమే సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లు ఈ గుంటలు పూడ్చి వేయాలని కోరుతున్నారు

.కోపురవారిపాలెం రోడ్డు చెరువును తలపిస్తున్నది.దీంతో వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ముందస్తు భద్రతా చర్యలు

విశాలాంధ్ర-చీమకుర్తి : ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా ఒంగోలు మరియు చీమకుర్తి పరిసర ప్రాంతాలలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో డాగ్స్ పాడ్ పేలుడు పదార్థాలు గుర్తించే జాగిలాలు సీతామాంగి మరియు బాంబుస్క్వాడ్ బృందాలతో పాటు స్థానిక చీమకుర్తి పోలీస్ అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ పార్సిల్ పాయింట్, ఓల్డ్ మార్కెట్ సెంటర్ కర్నూలు రోడ్డు డార్మిటరీ ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటారని ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని జిల్లా పోలీసులు కోరారు.

సచివాలయాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-గిద్దలూరు : ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన పాలన అందించాల్సిన సచివాలయ సిబ్బంది నిర్లక్ష్య వైఖరి పై తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న సమయంలో గిద్దలూరు ఎంపీడీవో కే సీతారామరావు ఆకస్మిక తనిఖీ చేశారు. సోమవారం ఎంపీడీవో కే సీతారామరావు మండలంలోని ముండ్లపాడు కొమ్మునూరు గ్రామ సచివాలయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా అందుబాటులో ఉండి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసేలా అవగాహన కల్పించాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బందిపై ఉంది. డ్యూటీ విషయంలో నిర్లక్ష్యం సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కల్తీ మద్యం తయారీపై సమగ్ర విచారణ

- ఎంపీ వైవీ సుబ్బారెడ్డి డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో-బాపట్ల : రాష్ట్రంలో కల్తీ మద్యం తయారీపై కూటమి ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని రాజ్యసభ సభ్యులు, వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. బాపట్ల పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రైవేటు దుకాణాల పేరుతో కూటమి నేతలకు మద్యం దుకాణాలు అప్పగించిందని... దీంతో రాష్ట్ర వ్యాప్తంగా మద్యం అమ్మకాలు ఇష్టానుసారంగా సమయపాలన లేకుండా జరుగుతున్నాయన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో కల్తీ మద్యం తయారీకి బీజం పడిందన్నారు. రెండు రోజుల క్రితం అన్నమయ్య జిల్లా ములకలచెరువులో అధికారులు కల్తీ మద్యం తయారీ ఫ్యాక్టరీని సీజ్ చేసి మద్యం తయారు చేసే ముడిసరుకు, యంత్రాలను స్వాధీనం చేసుకున్నారన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో కల్తీ మద్యం తయారు చేసే ప్రాంతాలను గుర్తించి కఠిన చర్యలు తీసుకుని ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందన్నారు. అలాంటి వ్యక్తులపై ఉక్కుపాదం మోపాలన్నారు. కల్తీ మద్యం రాష్ట్రంలో అరికట్టేంత వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ వైద్యకళాశాలల్ని ప్రైవేటీకరణ చేయడం పేదలకు తీవ్ర అన్యాయం చేయటమేనన్నారు. వైసీపీ తరపున కూటమి ప్రభుత్వాన్ని రాబోయే రోజుల్లో నిలదీసే కార్యక్రమం చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసే విషయాలపై సోషల్ మీడియాలో హుందాగా పోస్టులు పెట్టాలని... ఇష్టానుసారంగా పోస్టులు పెట్టి వివాదాల్లోకి వెళ్లొద్దని కార్యకర్తలకు సూచించారు. కొన్నిచోట్ల తమ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని... పార్టీ లీగల్ సెల్ అధ్వర్యంలో తప్పుడు కేసులు పెట్టే అధికారులపై ఫిర్యాదు చేసేందుకు సుప్రీంకోర్టుకు కూడా వెళ్తామని సుబ్బారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మేరుగ నాగార్జున పాల్గొన్నారు.

చెస్ క్రీడాకారుణికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర -ఒంగోలు : లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు ఎలైట్ సిటిజన్స్ ఆధ్వర్యంలో చెస్ క్రీడాకారిణి అముక్త మాల్యద కు రూ. 20 వేలు ఆర్థిక సహాయం చేశారు. ఒంగోలులోని పివిఆర్ గర్ల్స్ హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న ఆముక్త మాల్యద 13 సంవత్సరాలలోపు విభాగంలో చదరంగం గేమ్‌లో ఇండియాలో ప్రథమ స్థానంలోనూ, ప్రపంచంలో ఏడవ స్థానంలోనూ నిలిచారు. హంగేరిలో ఈ నెల 14 నుంచి నవంబర్ 26వ తేదీ వరకు జరిగే చెస్ వరల్డ్ టోర్నమెంట్‌లో ఆడేందుకు బయలుదేర వలసి ఉంది. కార్యక్రమంలో క్లబ్బు అధ్యక్షులు పార్థసారథి, సెక్రటరీ స్వామి, కోశాధికారి నందకుమార్, క్లబ్బు ఫౌండర్ కూరపాటి రమేష్,పూర్వ అధ్యక్షులు తమ్మన ఆంజనేయులు, పల్లపు సుబ్బయ్య, వైస్ ప్రెసిడెంట్ మిరియాల కృష్ణమూర్తి, రాచమల్లు గోపి కిషోర్, సహాయ కార్యదర్శి బియ్యపు విజయ్ కుమార్, తుమ్మపూడి పాండురంగారావు, కిషోర్ పాల్గొనున్నారు.

నర్సరీల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

ఉద్యానవన శాఖ అధికారి డాక్టర్ సంధ్య

విశాలాంధ్ర-మద్దిపాడు : పొగాకు నర్సరీలపై నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఉద్యానవన శాఖ అధికారి డాక్టర్ డి.సంధ్య తెలిపారు. సోమవారం కొలచనకోట, వెల్లంపల్లి గ్రామాల్లో నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ డి సంధ్యారాణి మాట్లాడుతూ పొగాకు నారు నెట్ చుట్టూ మూడు అడుగుల వరకు ఎలాంటి కలుపు చెట్లు ఉండకూడదు అన్నారు. నర్సరీలలో కూడా జిగురు రంగు అట్టలను ఉంచాలన్నారు. ప్రతి బెడ్డుకు కంపెనీ వైరైటీ నాటిన తేదీ వివరాలు పెట్టాలన్నారు. నాణ్యమైన విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలని కొనుగోలు చేసిన బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. నారు కొనుగోలు చేసిన సమయంలో రసీదును తీసుకోవాలని తెలిపారు.

శ్రీ నారాయణస్వామి హుండీ ఆదాయం

రూ.1,90,941

విశాలాంధ్ర-సిఎస్‌పురం : జిల్లాలో ప్రసిద్దిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ నారాయణ స్వామికి ఆదివారం ఆదాయం1,90,941 రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు తెలిపారు. దర్శన టికెట్లు అమ్మకం ద్వారా ఆదాయం రూ.82,210 లు, లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా ఆదాయం రూ.37,960 లు , శాశ్వత అన్నదానమునకు ఆదాయం రూ.53,739 లు, శ్రీ స్వామి వారి పంచామృత అభిషేకం నకు రూ .11,032 లు శ్రీ స్వామి వారికి శ్రీ పాద కానుకలు ద్వారా రూ.6,000 లు అలాగే శాశ్వత అన్నదాన పథకం నకు వెలిగండ్ల మండలం నాగిరెడ్డిపల్లి గ్రామ వాస్తవ్యులు కదిరి ప్రసాదు అంజలి దంపతుల కుమారుడు వెంకట సాయి తేజ 10,016 రూపాయలు విరాళంగా ఇచ్చినట్లు తెలిపారు.

శ్రవణ్ కుమార్‌కు సత్కారం

విశాలాంధ్ర-మద్దిపాడు : స్వచ్ఛ ఆంధ్ర పరిశుభ్రతలో కీలక ప్రాధాన్యత ఇచ్చిన డాక్టర్ శ్రావణ్ కుమార్‌ను ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ జిల్లా కలెక్టర్ రాజాబాబు ఆధ్వర్యంలో సోమవారం ఒంగోలు రిమ్స్ ప్రాంగణంలో ఘనంగా సత్కరించారు సర్టిఫికెట్ ప్రధానం చేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ పరిశుభ్రత కు ప్రాధాన్యం కల్పించి సత్కారం చేసినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు అలాగే అంగన్వాడి సూపర్వైజర్ ను జిల్లా కలెక్టర్ రాజాబాబు ఐ సి డి ఎస్ పి డి సువర్ణ నేతృత్వంలో సూపర్వైజర్‌లో ఘనంగా సత్కరించారు.

సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌పై దాడి అమానుష చర్య

రాష్ట్ర మాదిగ సంక్షేమ పోరాట సమితి అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : భారతదేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయి పై దాడికి లాయర్ పాల్పడటం అమానుష చర్యని దీనిని ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర మాదిగ సంక్షేమ పోరాట సమితి అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ అన్నారు. కోర్టు జరుగుతుండగా లాయర్ చేసిన చర్యను ఖండిస్తున్నామన్నారు. అతనిని బార్ అసోసియేషన్ నుండి తొలగించి అతను లాయర్ పట్టాను రద్దు చేయవలసినదిగా డిమాండ్ చేస్తున్నామన్నారు. చట్టాలపట్ల, న్యాయంపట్ల గౌరవంగా ఉండాల్సిన లాయర్లు ఈ విధంగా జడ్జిలపై అమానుష చర్యలకు పాల్పడటం చట్టవిరుద్ధమైన చర్యఅని ఈ ప్రక్రియ సభ్య సమాజానికి ఒక మాయని మచ్చలా ఉంటుందన్నారు. భారతదేశ సుప్రీంకోర్టు అత్యున్నత న్యాయస్థానంలో ఒక దళితుడును కూర్చోవటాన్ని కూడా జీర్ణించుకోలేని హిందూ ఫాసిస్ట్ భావజాలం కలిగిన సనాతన వాదులు ఇటువంటి చర్యలు చేయటం హేయమన్నారు. చీఫ్ జస్టిస్ పై దాడికి పాల్పడిన లాయర్ ను తక్షణమే చట్టపరంగా కఠినంగా శిక్షించాలని లేదంటే దేశవ్యాప్తంగా దళిత బహుజనులందరూ ఆందోళన బాట పడతామన్నారు.

వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన



విశాలాంధ్ర-కొమరోలు : వన్యప్రాణి వారోత్సవాలలో భాగముగా బేస్తవారిపేట రేంజి పరిధిలో గల తాటిచెర్ల బీట్ తాటిచెర్ల గ్రామం నందు గల బాలయేసు బిడి ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు అడవులు మరియు వణ్యప్రాణుల సంరక్షణ వాటి ప్రాముఖ్యత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించుట జరిగినది. తాటిచెర్ల గ్రామంలో ప్రజలకు వన్య ప్రాణులను వేటాడిన, ఉచ్చులు వేసి మరియు పంటా పొలాలకు విద్యుత్తు తీగలు ఏర్పాటు చేసి వన్య ప్రాణులను చంపుట చట్టరీత్య నేరం మరియు వణ్య ప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం శిక్షార్హులని అన్నారు. పంట పొలాల్లో వణ్య ప్రాణుల ద్వార ఏమైన పంట నష్టం కలిగిన యెడల ప్రభుత్వము తరపున నష్ట పరిహారం కూడా ఇవ్వబడుతోంది కావున వన్య ప్రాణులను చంప వద్దు అని తెలియపరచుట జరిగినది. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ బేస్తవారిపేట ఆనందరావు, ఎఫ్‌బీఓలు మౌలాలి, వి.వి.రమణ, క్రాంతి తేజ పాల్గొన్నారు.

కీలక ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు



విశాలాంధ్ర-ఒంగోలు: జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు, జిల్లా పోలీసులు ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా ఒంగోలు మరియు చీమకుర్తి పరిసర ప్రాంతాలలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో డాగ్ స్క్వాడ్ (పేలుడు పదార్థాలు గుర్తించే జాగిలాలు చీత, మాగ్గీ) మరియు బాంబ్ స్క్వాడ్ బృందాలతో పాటు స్థానిక ఒంగోలు, చీమకుర్తి పోలీస్ అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్ పార్సిల్ పాయింట్, ఓల్డ్ మార్కెట్ సెంటర్, కర్నూల్ రోడ్, నెల్లూరు బస్టాండ్ పరిసరాల్లో ఉన్న డార్మిటరీలు, అలాగే ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమానాస్పద వస్తువులు, లగేజీలు మరియు పార్కింగ్ ప్రదేశాలను తనిఖీ చేశారు.ఇదే విధంగా చీమకుర్తి ఆర్టీసీ బస్టాండ్, ఆసుపత్రులు మరియు గ్రానైట్ ఫ్యాక్టరీల పరిసర ప్రాంతాలను కూడా డాగ్ స్క్వాడ్ మరియు బాంబ్ స్క్వాడ్ బృందం క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటారని, ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని జిల్లా పోలీసులు కోరారు. ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా వాహనాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని లేదా డయల్ 112 కాల్ చేయాలని సూచించారు. జిల్లాలో శాంతి భద్రతలు కాపాడేందుకు, నేర నియంత్రణ చర్యలను మరింత పటిష్టం చేసేందుకు జిల్లా పోలీస్ శాఖ నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, ప్రజల భద్రతే తమ ప్రధాన ప్రాధాన్యమన్నారు. ఈ తనిఖీలో చీమకుర్తి సీఐ సుబ్బారావు, ఒంగోలు టాస్క్ ఫోర్స్ ఎస్సై చెంచయ్య, స్పెషల్ పార్టీ సిబ్బంది మరియు సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ హర్షిణిలో ఎపిఎస్ఎసిఎస్ అవగాహన

విశాలాంధ్ర-ఒంగోలు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సమితి ఆధ్వర్యంలో, శ్రీ హర్షిణి ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ మహిళా కళాశాలలో విహాన్ సిఎస్‌సి ఒంగోలు సహకారంతో హెచ్ఐవి, ఎయిడ్స్, మరియు ఎస్‌టిఐ పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ గోరంట్ల రవి కుమార్, డైరెక్టర్ జి. హర్షిత్ , వైస్ ప్రిన్సిపాల్ డా. కె. సుధీర్ చక్రవర్తి,ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ టి. రామ పిచ్చయ్య, అధ్యాపకులు ఉమా దేవి, పవన్, సుల్తానా, సీత, అనురాధ, సిరిష, మరియు ఎపిఎస్ఎసిఎస్ ప్రతినిధి శ్రీమతి బి. కమల ప్రధాన వక్తగా హాజరై హెచ్ఐవి, ఎయిడ్, మరియు ఎస్‌టిఐ లపై అవగాహన, తప్పు అపోహలను నివారించడం, మరియు సురక్షిత జీవన విధానాల ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు విపులంగా వివరించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు సమాజంలో ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడేలా ప్రేరణనిచ్చిందని నిర్వాహకులు తెలిపారు.

భారత్ డైనమిక్స్ లిమిటెడ్ ఏర్పాటుపై హర్షం

విశాలాంధ్ర-మార్కాపురం : దేశ రక్షణ రంగాన్ని బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం మరొక చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని బీజేపీ నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు.. ఆత్మనిర్భర భారత్ లక్ష్య సాధనలో భాగంగా, ఆంధ్రప్రదేశ్‌లోని దొనకొండలో రూ. 1,200 కోట్ల వ్యయంతో భారత్ డైనమిక్స్ లిమిటెడ్ కొత్త యూనిట్ ఏర్పాటు చేస్తుండడం హర్షణీయమన్నారు. 1,400 ఎకరాల విస్తీర్ణంలో ప్రారంభమవుతున్న ఈ భారీ ప్రాజెక్ట్ ద్వారా 600 మందికి ప్రత్యక్షంగా, 1,000 మందికి పరోక్షంగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయని తెలిపారు.దొనకొండలో మరిన్ని పరిశ్రమలు వచ్చి ఉపాధి అవకాశాలు మెరుగుపడాలని కోరుకుంటున్నట్టు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తెలిపారు.

సమస్యల పరిష్కారంలో జవాబుదారీతనంతో వ్యవహరించాలి: ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : ప్రజా సమస్యల పరిష్కారించడంలో జవాబుదారీతనంతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ పోలీస్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 64 మంది అర్జీదారులు వారి సమస్యలను ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీకి విన్నవించుకున్నారు.ఎస్పీ వారి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి,సంబంధిత అధికారులకు ఫోన్ చేసి అర్జీలను చట్టపరిధిలో విచారించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజా సమస్యలు పరిష్కరించడంలో జవాబుదారీతనంతో వ్యవహరించాలని అధికారులకు జిల్లా ఎస్పీ తెలిపారు.ప్రజల నుండి భూవివాదాలు,కుటుంబ కలహాలు,ఆర్థిక లావాదేవీలు ఇతర పలు సమస్యలపై వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలన్నారు.అర్జీలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని జిల్లా పోలీస్ అధికారులను హెచ్చరించారు.అర్జీలను పరిష్కరించేందుకు తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంకు పంపాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీసీఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్,పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ యు.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు బాధ్యతతో పనిచేయాలి

కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్

విశాలాంధ్ర - బాపట్ల : ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతతో పని చేయాలని కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు.సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.ప్రజా సమస్యల వినతి పత్రాలను వారు స్వయంగా స్వీకరించి, కొన్నింటికి తక్షణమే పరిష్కార మార్గం చూపించారు.కొన్నింటిని సంబంధిత శాఖ అధికారులకు అందించి ప్రతి వినతిని తక్షణమే పరిష్కరించేలా పనిచేయాలని ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు మండల స్థాయిలో అర్జీలను నూరు శాతం నాణ్యతతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.పీజీఆర్ఎస్‌లో వచ్చే సమస్యలను అధికారులకు ఈ ఆఫీస్ ద్వారా పంపడం జరుగుతుందని,వారు ఆ సమస్యకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆ సమస్యలను పరిష్కరించాలని,సంబంధిత ఫోటోలను, వీడియోలను ఈ ఆఫీస్‌లో అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.కాల్ సెంటర్లో (1100) నమోదైన అర్జీల పరిష్కారంపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు.సమస్యలను పరిష్కారంలో అధికారులు వేగంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు.అద్దంకి నియోజకవర్గం లోని ఏడు సబ్ స్టేషన్ పరిధిలో పీఎం కుసుమ పథకమునకు భూసేకరణ సంబంధించి రైతులతో బుధవారం నాటికి అగ్రిమెంట్లు పూర్తిచేసుకుని శనివారం పనులు మొదలు పెట్టాలని వాటికి సంబంధించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏపీ సిపిడిసిఎల్ ఎస్ఈని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్ జి.గంగాధర్ గౌడ్,ఇంచార్జ్ పిడి డిఆర్డిఏ లవన్న,బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా,అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

జిల్లాలో ప్రజా ప్రయోజనాల కోసం చేపట్టిన కీలక ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పెండింగ్ సమస్యలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ సోమవారం సమగ్ర సమీక్ష నిర్వహించారు.కలెక్టర్ కార్యాలయంలోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన ఈ సమావేశంలో రొంపేరు కుడి,ఎడమ కాలువల ఆధునికీకరణ,గుంటూరు కాలువ ఆధునికీకరణ, పట్టణాల్లో మలినజల శుద్ధి కేంద్రాల ఏర్పాటు, రిన్యూవబుల్ ఎనర్జీ మాన్యుఫాక్చరింగ్ జోన్,అలాగే జాతీయ రహదారుల పనులకు సంబంధించిన భూసేకరణ అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తవాలంటే భూసేకరణ ప్రక్రియను నిర్దిష్ట గడావుకాలంలో వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమీక్షలో జిల్లాలోని మూడు రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలు గ్లోరియా,చంద్రశేఖర్, రామలక్ష్మి, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు,నేషనల్ హైవే అధికారులు,భూసేకరణ సూపరింటెండెంట్ శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

10 నుండి లఘు సంప్రోక్షణ కళాన్యాస మహోత్సవం

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : చందోలు గ్రామంలో వెలసిన చెన్నకేశవ స్వామి వారి దేవస్థానంలో అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు మూడు రోజుల పాటు లఘు సంప్రోక్షణ కళాన్యాస కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్టు ఆలయ కార్యనిర్వాహణాధికారి జి.నరసింహమూర్తి తెలిపారు.సోమవారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ధర్మకర్తల మండలి సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీమాన్ వేదాంతం కృష్ణమాచార్యులు,వేదాంతం వరదాచార్యులు వారి సారధ్యంలో ఈ కార్యక్రమాలు వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం దీక్షాపూర్వకంగా నిర్వహించబడతాయని పేర్కొన్నారు.ఈ లఘు సంప్రోక్షణ సందర్భంగా నూతనంగా నిర్మించబడిన వాహనశాల,యాగశాల,కళ్యాణ మండపాలకు సంప్రోక్షణలు నిర్వహిస్తారన్నారు.అనంతరం పూర్ణాహుతి,స్వామివారి దర్శనం,శాంతి కల్యాణ మహోత్సవం జరగనుందన్నారు.ఈ పవిత్రమైన కార్యానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో ఆలయ ఆనువంశిక అర్చకులు, బోర్డు చైర్మన్ యెందూరి సాయి గుప్తా, సభ్యులు గ్రంధి శ్రీనివాసరావు, కరి ప్రసాద్ శర్మ,బాదుగుల మాధవరావు,కల్లూరి హరి కుమారి,పోతర్లంక హేమలత,కత్తి నాగమణి,అద్దేపల్లి ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

ముఠా వర్కర్స్ యూనియన్ నేత మృతి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ది బాపట్ల టౌన్ కిరాణా అండ్ సిమెంట్ ముఠా వర్కర్స్ యూనియన్ జాయింట్ సెక్రెటరీ కంచర్ల యేసు రత్నం సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు.సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగంకొండ,ముఠా యూనియన్ సభ్యులు యేసు రత్నం నివాసానికి వెళ్లి ఆయన మృతదేహంపై సీపీఐ జెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు.బాపట్ల టౌన్ కిరాణా అండ్ సిమెంట్ ముఠా వర్కర్స్ యూనియన్ జాయింట్ సెక్రెటరీ,సీపీఐ పార్టీ సభ్యునిగా,ఏఐటీయూసీ నాయకులుగా గత 23 సంవత్సరాల నుంచి యేసు రత్నం ఎనలేని సేవలు అందించారని సీపీఐ నాయకులు సింగం కొండ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ది బాపట్ల టౌన్ కిరాణా అండ్ సిమెంట్ ముఠా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ముత్తిరెడ్డి శ్రీనివాస రావు,ఉపాధ్యక్షులు పమిడిబోయినా రామాంజనేయులు,ప్రధాన కార్యదర్శి ముత్తి రెడ్డి నాగేశ్వరావు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు బాసి పైడయ్య,మామిడిబత్తుల అశోక్,ముఠా యూనియన్ కార్మికులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

నేడు జిల్లా కలెక్టరేట్‌లో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

విశాలాంధ్ర - బాపట్ల : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మంగళవారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.మంగళవారం ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

అర్జీలు సత్వరమే పరిష్కరించాలి

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి వారి అధ్యక్షతన రెవెన్యూ డివిజనల్ అధికారి రేపల్లెవారి కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.ఇందులో మొత్తం ఏడు అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో ఎన్.రామలక్ష్మి తెలిపారు. కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదు వివరాలు ఆమె తెలిపారు.ఈ ఫిర్యాదులను సంబంధిత అధికారులు సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని ఆర్డీవో రామలక్ష్మి క్రింది స్థాయి అధికారులను ఆదేశించారు.

సీఐటీయూ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ముండ్లమూరు : సిఐటియు ప్రకాశం జిల్లా 13వ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి బోడపాటి హనుమంతరావు తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన ముండ్లమూరులోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రచారం నిర్వహించారు.

నాగేశ్వరరావుకు ప్రతిభా పురస్కారం

విశాలాంధ్ర - చెరుకుపల్లి : జన విజ్ఞాన వేదిక ద్వారా ఎంతో మంది ప్రజలను,విద్యార్థులను మూఢనమ్మకాల పట్ల చైతన్య పరుస్తూ,ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ఎందరో పేద విద్యార్థులకు ఉచితంగా విద్యనందిస్తూ,రాష్ట్ర ప్రభుత్వంచే ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు అందుకున్న ఆరేపల్లి యూపీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు కాటూరి నాగేశ్వరావును మరో పురస్కారం వరించింది.గుంటూరు కెవిఆర్, జయలక్ష్మి ట్రస్ట్ వారు అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రతిభా పురస్కారాలలో భాగంగా ఆయనకు ప్రతిభా పురస్కారం శనివారం రాత్రి వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో అందించారు. మాజీ ఎమ్మెల్సీ జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కే.లక్ష్మణరావు చేతుల మీదగా ఈ పురస్కారాన్ని స్వీకరించారు. ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ హైయర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ కే.రత్న శీలమణి,తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ బి.గోపి మూర్తి,పారా మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు ఆలా వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు,జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్,లైన్స్ క్లబ్ మాజీ గవర్నర్ ఎన్.వీర ప్రకాష్ తదితరులు సమక్షంలో ఆయన ఈ పురస్కారాన్ని స్వీకరించారు.ప్రతిభా పురస్కారం అందుకున్న నాగేశ్వరరావు మాస్టర్‌ను మండల విద్యాశాఖ అధికారులు నవీన్ కుమార్,పులి లాజర్,ఇంకొల్లు రంగారావు,మాదాసు కోటేశ్వరరావు తదితరులు అభినందనలు తెలిపారు.